VISALAANDHRA, VIJAYAWADA Phone 376

ఉదయం

Regd No. H. 203

విశాలాంధ్ర

చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

సంపుటి 16, సంచిక 89 | విజయవాడ 22—6—1966 బుధవారం | 6 పేజీలు 10 పై.

శ్రీ కామరాజ్‌తో మైసూరు ప్రతినిధివర్గ భేటీ

న్యూఢిల్లీ, జూన్ 21

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్‌ను 4 గంటలకు కూడిన మైసూరు ప్రతినిధివర్గం నేడు కలుసుకొని మైసూరు - మహారాష్ట్ర సరిహద్దు వివాద పరిష్కారానికి ఏకసభ్య కమిషన్ నియామక ప్రతిపాదనపట్ల మైసూరు రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వ్యతిరేకతను తెలియజేసారు.

ఈ ప్రతినిధివర్గానికి రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు నాయకత్వం వహించారు.

'ఆంధ్రలో ప్రధాని కార్యక్రమాలన్నింటినీ బహిష్కరించండి'

పార్టీసభ్యులు, శ్రేయోభిలాషులు, శాసనసభ్యులకు, ప్రజలకు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి పిలుపు

అమెరికన్ సామ్రాజ్యవాదుల వొత్తిడికి లోనై జాతీయ ద్రోహానికి పాల్పడిన ప్రభుత్వ చర్యకు నిరసన తెలుపమని విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 21

అమెరికా సామ్రాజ్యవాదుల ఒత్తిడికిలోనై కనీసం పార్లమెంటుకు నైతం తెలియకుండా రూపాయి విలువ తగ్గించడం ద్వారా జాతీయ ద్రోహానికి ఒడిగట్టిన ప్రభుత్వపు అధినేత శ్రీమతి ఇందిరా గాంధీ ఆంధ్ర పర్యటన సందర్భంలో పాల్గొనే కార్యక్రమాలన్నింటినీ బహిష్కరించవలసినదిగా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి పార్టీ సభ్యులకూ, సానుభూతి పరులకూ ప్రజానీకానికందరికీ పిలుపిచ్చింది.

శ్రీమతి ఇందిరాగాంధీ శాసనసభ్యుల నుద్దేశించి చేసే ప్రసంగాన్ని బహిష్కరించవలసినదిగా పార్టీ శాసన సభ్యులకూ, ఇతర ప్రతిపక్షాలకూ విజ్ఞప్తి చేసింది.

జూన్ 18, 19 తేదీలలో మద్రాసులో జరిగిన రాష్ట్రీయ విద్యాపంత్రులసభ

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశాలు ఈ నెల 19 వ తేదీ నుండి ఇక్కడ జరుగుతున్నాయి. ఈ సమావేశాలకు శ్రీయుతులు ఎస్. సత్యనారాయణరెడ్డి, వై. విజయకుమార్, జె. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రి అధ్యక్షవర్గంగా వ్యవహరిస్తున్నారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఆంధ్రప్రదేశ్‌లో పాల్గొనే కార్యక్రమాలను బహిష్కరించవలసినదిగా కోరుతూ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి చేసిన తీర్మానంలో ఇలా వుంది.

అమెరికా సామ్రాజ్యవాదుల ఆదేశాను సారం, అత్యున్నతాధికార సంస్థ అయిన పార్లమెంటుకు నైతం తెలియనివ్వకుండా రూపాయి విలువను తగ్గించడం ద్వారా జాతీయ వినాశం చర్యకు పాల్పడిన ప్రభుత్వపు అధినేత శ్రీమతి ఇందిరా గాంధీ ఒక్కరుండినే ఆంధ్రలో పర్యటనకై వస్తున్నారు.

నిగ్గుదూలిన ఎటపుల్, ఓప్పందం ఇండో-అమెరికన్ ఫౌండేషన్, కేపిటో ట్రాన్సి మిటర్లు మున్నగు బస్సిందాలద్వారా అమెరికన్ సామ్రాజ్యవాదానికి లొంగిపోయిన క్రమంలోనే ప్రస్తుతంకూడా అమెరికా సామ్రాజ్య వాదానికి లొంగిపోయి రూపాయి విలువ తగ్గించడం ద్వారా ఈప్రభుత్వం నిస్సు మాలిన వర్యకు పూనుకొన్నది. ఈ ప్రభుత్వ చర్యకు నిరసనగా ఆంధ్రలో శ్రీమతి ఇందిరాగాంధీ పార్టానే కార్యక్రమాలన్నింటినీ బహిష్కరించవలసినదిగా రాష్ట్రీ కమ్యూనిస్టు సమితి పార్టీ సభ్యులకూ, సానుభూతి పరులకూ పార్టీ శ్రేయోభిలాషులకూ పిలుపిస్తున్నది.

శాసన సభ్యులకు విజ్ఞప్తి

శాసన సభ్యుల సమీపంచి ప్రసంగించే ప్రసంగాన్ని బహిష్కరించవలసినదిగా కమ్యూనిస్టు శాసన సభ్యులందరినీ, ఆదేశిస్తున్నది

అలాగే ప్రధాని ప్రసంగాన్ని కార్యక్రమాలన్నింటినీ బహిష్కరించవలసినదిగా ప్రతిపక్షాల శాసన సభ్యులను విజ్ఞప్తి చేస్తున్నది.

తమ కలయిక ఇందిరా నాయకత్వ పటిష్టతకేనట

శ్రీ సంజీవయ్య ఉవాచ

మద్రాసు, జూన్ 21

శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన్ని ఆంధ్ర కాంగ్రెసును బలోపేతం చేసే దృష్ట్యా మాత్రమే తాను శ్రీ సంజీవరెడ్డితో చేతులు కలిపానని నేడిక్కడ కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య పత్రికా విలేకరులతో చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి వ్యతిరేకంగా ఈ కలయిక జరిగిందని పత్రికలలో వచ్చిన వార్తలపై ఆయనను ప్రశ్నించగా, దానిపై వ్యాఖ్య నించడానికి నిరాకరించారు.

తమ మధ్యవున్న విభేదాలను తొలించుకొనే నిమిత్తం శ్రీ బ్రహ్మానందరెడ్డిని మీరు శ్రీ సంజీవరెడ్డి కలుసుకొనబోతున్నారా అని ప్రశ్నించగా చేచిచూడమని సమాధానమిచ్చారు.

తమ పునస్సమాగమం కాంగ్రెసు వర్గాలలో సానుకూల్యాన్ని నెలకొల్పుతుందని ఢంకా బజాయించి చెప్పగలనని ఆయన తెలిపారు.

సంజీవుల రాజీపై బ్రహ్మానంద రెడ్డి వ్యాఖ్య

మద్రాసు, జూన్ 21

ఆంధ్ర రాజకీయాలలో కలని వనిచేయడానికి శ్రీ సంజీవరెడ్డి, సంజీవయ్యలు విశ్వసించారన్న వార్తలపట్ల తాను ఆశ్చర్యపడలేదని, ఆంధ్రలోని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ అన్నారు.

పత్రికా విలేకరుల ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి వాళ్ళు చెబుతున్నట్లుగా కాంగ్రెస్ మేలుకోసం వారు కలిస్తే సంతోషిస్తానని అన్నారు.

'సాదిక్ హత్యకేపాక్ మమ్ములను పంపింది'

కాశ్మీర్‌లో పట్టుబడిన పాకిస్తాన్ గూఢచారి ఒప్పుకోలు

శ్రీనగరు, జూన్ 21

కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. యం. సాదిక్ సమాచారివృత్తి శాఖమంత్రి శ్రీగులాం రసూల్ కార్‌లను హత్య చేయడానికి తమను పాకిస్తాన్ వినియోగించిందని కాశ్మీర్‌పోలీసుల చేతికిక్కిన పాకిస్తాన్ గూఢచారి ఒకరు విచారణ సందర్భంగా ఒప్పుకొన్నాడు.

కాశ్మీర పోలీసులు చుర్దుపు వ్యక్తులను అరెస్టు చేయడంతో పాకిస్తాన్ గూఢచారి మఠా కార్యకలాపాలను ధ్వంసం చేసింది. వీరిని ఇంకా విచారణ జరుపుతున్నారు.

బుధవారం ప్రాంతంలో కాశ్మీర పోలీసులు గత రెండు వారాలుగా పాకిస్తాన్ ఆయుధాలు పంపుతుండగా పట్టుకొన్నారు. పాకిస్తాన్ ఆర్మీనెన్సు ఫ్యాక్టరీ గుర్తులు కలిగిన ఆయుధాలను రెండుచోట్ల స్వాధీనం చేసుకున్నారు.

ఆదాయపు పన్ను శాఖచే గూఢచారి విభాగ నియామకం

పన్నుల ఎగవేత నిరోధానికి

న్యూఢిల్లీ, జూన్ 21

పన్నుల ఎగవేతను కనిపెట్టే కార్యక్రమంలో భాగంగా ఆదాయపు పన్ను శాఖ ఒక గూఢచారి విభాగాన్ని నియమించింది. దీనికి ఢిల్లీ పన్నుల తనిఖీ డైరెక్టరు అధిపత్యం వహిస్తారు.

బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ, నగరాలలో దీని యూనిట్లు ఉంటాయి. వీటికి గూఢచారిశాఖ డిప్యూటీ డైరెక్టర్లు అధిపత్యం వహిస్తారు. పన్నుల ఎగవేత సమాచారాన్ని అయిదుకు లాగి, పన్నులను వసూలు చేయడం యూనిట్లుగా కార్యక్రమం.

పన్నుల ఎగవేతను సంబంధించిన సమాచారాన్ని సాక్ష్యాధారాలతో యీ ప్రాంతీయ కార్యాలయాల డిప్యూటీ డైరెక్టర్లు తెలియజేయవలసిందిగా గూఢచారిశాఖ డైరెక్టరు ఒక ప్రకటనలో తెలియజేశారు.

విద్యుత్తు, ఇరిగేషన్ పథకాల వ్యయం పెరుగుదల

కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రి ప్రకటన

హైదరాబాద్, జూన్ 21

రూపాయి విలువ తగ్గింపు ఫలితంగా నిస్సత్తువ, నీటిపారుదల పథకాల వ్యయం పెరుగుతుందని కేంద్రమంత్రివర్యులు, నీటిపారుదల శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అహ్మద్ నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

ఈ పథకాలపై పెరిగే వ్యయానికి సంబంధించిన లెక్కలను పంపండంటవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరామని ఆయన తెలిపారు.

ఇండోనేషియా విదేశాంగమంత్రి మాస్కో పర్యటన

జకార్తా, జూన్ 21

సోవియట్ నాయకులతో చర్చలు జరిపేందుకై ఇండోనేషియా విదేశాంగమంత్రి ఆదంమలిక్ జూన్ 16 న మాస్కో వెళ్ళారని నేడిక్కడ తెలియచేయబడింది.

ప్రజా సమాలోచన సమ్మేళనం జరుగుతున్నందువల్ల మిక్ మాస్కో పర్యటన ఆలస్యం అయిందని, స్వతంత్ర దిన పత్రిక 'హెరాల్డ్' ప్రకటించింది. సోవియట్ యూనియన్‌నుండి ఇంతోనేషియా యిండో ఋణం అనుగణ్యమని తెలుస్తున్నది.

మలేషియాలోని బ్రిటిష్ ఆస్తులు జాతీయంచేయాలి

పార్లమెంటులోని ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యుల డిమాండ్

కౌలాలంపూర్, జూన్ 21

మలేషియాకు ఎక్కువగా సహాయం అందించడానికి బ్రిటన్ నిరాకరించినందుకు ప్రతిగా మలేషియాలోని బ్రిటిష్ ఆస్తిపాస్తులను, వాణిజ్యాన్ని జాతీయం చేయాలని ప్రతిపక్షాలకు చెందిన పార్లమెంటు సభ్యులు ఉపయుక్తా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్రిటిష్ ప్రభావాన్ని తొలగించేందుకు పదేళ్ళలోగా విదానాన్ని పూర్తిచేయవలసిందిగా వీరు కోరారు.

హత్యానుంచి సైనికుడు బుద్ధ నాయుడుని తప్పించు

జైగావ్, జూన్ 21

మ్యాన్మార్ ఆస్పత్రిలోనున్న బొద్ధ సన్యాసుల తిత్రిక్యాంగ్‌ను నేడు దక్షిణ మయన్మార్ ప్రభుత్వం సైగావ్‌కు తరలించింది.

వీరు ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 18 రోజులపాటు నిరాహారదీక్ష ఉపసంహరించుకోవడం అనుసరించి మ్యానగర ఆస్పత్రిలో చేర్చబడ్డారు.

మ్యానగరం ఆస్పత్రిలోనున్న బొద్ధ సన్యాసుల తిత్రిక్యాంగ్‌ను నేడు దక్షిణ మయన్మార్ ప్రభుత్వం సైగావ్‌కు తరలించింది.

వీరు ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 18 రోజులపాటు నిరాహారదీక్ష ఉపసంహరించుకోవడం అనుసరించి మ్యానగర ఆస్పత్రిలో చేర్చబడ్డారు.

శ్రీ కోకా సుబ్బారావు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియామకం

న్యూఢిల్లీ, జూన్ 20

పదవీ విరమణ గావించిన శ్రీ ఏ. వి. నర్కార్ స్థానంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా శ్రీకోకా సుబ్బారావును నియమించబడ్డారు. వారి నియామకం ఈ నెల 30 వ తేదీ నుండి అమలులోకి వస్తుందని నేడిక్కడి అధికార ప్రకటన వెలువడింది.

మెకాంగ్‌నదిలో ఆయుధాల పడవ

సైగాన్, జూన్ 20

అమెరికాకు చెందిన కోస్తాగస్తీ నౌక సైగాన్‌కు నైఋతిగా 80 మైళ్ళలో ఆయుధాలు తెస్తున్న ట్రాలర్ పడవను ఒప్పుడుపెట్టి పట్టి చేసింది.

ట్రాలర్‌లోని చిన్నరకం ఆయుధాలను, సుంకసుంబంధ వస్తు పెట్టె నాణెకు అవ్యక్తం అయ్యాడు. వెళ్ళేటప్పుడు ట్రాలర్ లో నిప్పుపెట్టి, గస్తీ నౌకనుంచి అమెరికను సైనికులు ట్రాలర్‌మీదికి వచ్చేసరికి దానిలో ఎవ్వరూలేక, తుపాకులూ, మరఫిరంగులూ నుండి పోతున్నాయి.

12వ ఆసియన్ పార్లమెంటరీ కాన్ఫరెన్సు మెకాంగ్‌డెల్తాలోని నెల్లాలకు ఆయుధాలను చేరవేస్తోంది. అది ఎవరిలో ఎక్కడినుంచి వచ్చిందో తెలియలేదు.

యూరపు సమస్యల పరిష్కారానికై ఫ్రాన్స్ సోవియట్లు ఐక్య కృషి

డెగాల్ వి.దులో డిగోల్ ఆశాప్రకటన

మాస్కో, జూన్ 20

తూర్పు యూరపు రాజ్యాలతో ఫ్రాన్సు నిర్మ్యాజ, స్నేహ, సహకార సంబంధాలను ఏర్పరచుకో చూస్తున్నదని అధ్యక్షుడు డిగోల్ నేటి రాత్రి అన్నారు.

ఆయన గౌరవార్థం జరిగిన విందులో జనరల్ డిగోల్ ప్రసంగిస్తూ "రెండు సంస్థలు ఛిద్రవిచ్ఛిన్నమైన తరువాతనే" ఫ్రాన్సుకు ఇష్టంకాదు అన్నాడు.

"కనీసం తన మట్టుకు తాను తూర్పు యూరపు రాజ్యాలతో నిర్మ్యాజ స్నేహ సహకార సంబంధాలను కొత్తగా ఏర్పరచుకోనే విధంగా ఫ్రాన్సు కోరుకుంది." అన్నాడు.

ఈ నూతన సంబంధాలను ఏర్పరచుకోవడంతో ఫ్రాన్సు మొదట రష్యా నుంచి ప్రారంభించవలసి వస్తుందని అన్నాడు.

"ఇంతవరకు ఘర్షణనున్న దేశాలమధ్య మైత్రిని కూర్చడం అనేదే యూరపీయుల సమస్య. ముఖ్యంగా జర్మనుసమస్య అంతిమ పరిష్కారం వానిలో ఒకటి.

"యూరపీయులందిరి మహత్తర సమస్యలను పరిష్కరించడం కోసం ఫ్రాన్సు, సోవియట్ యూనియనూ పూనుకోవాలి."

తాను మైనాపు దూరం ఆలోచిస్తే, యేసుపు తాను అని, అమెరికా-కామ్‌బాడ్ దేశాలు కనిపెట్టుకొని వున్నాయనీ, యీ విషయాలపై తవయదేశాలు చర్చలు జరుపుతున్నాయని తనకు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసిందని సిహనోక్ అన్నాడు.

రిజర్వు బ్యాంకుపై పార్లమెంటు పాలన

అవసరమని హైదరాబాద్ రిజర్వు బ్యాంక్ ఎంప్లాయీస్ సభలో శ్రీ రాజబహదూర్ గౌడ్ డిమాండ్

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, జూన్ 21

రిజర్వు బ్యాంకు నిరంకుశాధికార వ్యవస్థను అమలులోపెట్టి దానిని ప్రజాతంత్రయుతంగా నిర్వహించేందుకు పార్లమెంటు ఆజమాయిషీలోకి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ రాజబహదూర్‌గౌడ్ డిమాండ్ చేశారు.

రిజర్వుబ్యాంకు దైనెక్టర్లబోర్డు నుండి గుత్త వ్యాపారులను, పెట్టుబడిదార్ల ప్రతినిధులను బహిష్కరించడం ద్వారా రిజర్వుబ్యాంకు యొక్క ప్రజాస్వామ్యీకరణ పరిధిలో కార్మికుల ప్రవేశానికి క్రమానుగతంగా పీఠికల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

నిన్న సాయంత్రం ఇక్కడ ఆంధ్ర బ్యాంకు ఆవరణలో జరిగిన రిజర్వుబ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ హైదరాబాద్‌శాఖ పదవ వార్షికోత్సవానికి శ్రీ గౌడ్ అధ్యక్షత సహిస్తూ పైవిధంగా ఉద్బోధించారు.

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఈ సభను ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ గురుమూర్తి ప్రసంగిస్తూ బ్యాంకింగ్ పరిశ్రమను గ్రామీణ ప్రాంతాలకునైతం విస్తరింప జేయవలసిన ఆవశ్యకత గురించి చెప్పారు. పి. ఎల్ 480 విగుపుకులపై దేశం ఆధార పడకుండా పుండేలా చేయడానికి తిత్తి తిని పెంచి, వ్యవసాయాన్ని సాంచేయడమ బ్యాంకులు ప్రోత్సహించాలని ఆయన అన్నారు. రూపాయి విలువ తగ్గింపు వల్ల ఎగుమతి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తిచేశారు. రూపాయి విలువ తగ్గింపు వల్ల ఎగుమతి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తిచేశారు.

రిజర్వుబ్యాంకు డైరెక్టర్లబోర్డులో గుత్త వ్యాపారులను తొలగించడం మేనని మంత్రి అంగీకరించారు.

"ఏదరపు పూరగాయల ధరలుకూడా పెరిగిపోయాయి. దిగుమతి చేసుకొనే విధంగా (మిగతా 6 వ పేజీలో)

వాతావరణం

హైదరాబాద్, జూన్ 21

రాగల 48 గంటలలో ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాలలోనూ కొన్ని ప్రాంతాలలో ఒక మోస్తరువర్షం కురుస్తుందని ఇక్కడి వాతావరణ కేంద్రం తెలియజేసింది.

కమ్యూనిస్టు పార్టీ రాజకీయ తీర్మానం పూర్తి పాఠం

హైదరాబాద్‌లో 1966 జూన్ 15వ తేదీకి ముగిసిన భారత కమ్యూనిస్టు పార్టీజాతీయసమితిసమావేశంలో ఆమోదించిన రాజకీయ తీర్మానం పూర్తి పాఠాన్ని రేపు 'విశాలాంధ్ర'లో ప్రచురిస్తున్నాము. పాఠకులు దీనిని గమనించగలరు. —[సం]

ధరలను నిలువరించకపోతే తీవ్రపరిణామాలు తప్పవు

విజయవాడ అధికధరల నిరోధక అఖిలపక్ష సమితి హెచ్చరిక

విజయవాడ, జూన్ 21

నిత్యావసర వస్తువులు, ముఖ్యంగా కిరోసిన్, తదితర అత్యవసర వస్తువుల ధరలు హఠాత్తుగా పెరిగినందుకు ఆందోళన వ్యక్తం చేస్తూ విజయవాడలో, అధికధరల నిరోధక అఖిలపక్ష సమితి గతరాత్రి దేశ్వాటుచేసిన సభలో ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

చుక్కలంటుతున్న యీ ధరలను అదుపులో పెట్టకపోతే తీవ్రపరిణామాలు దాగలవని యీ సమితి హెచ్చరించింది.

ఇటీవల పెట్రోలియంతో అగ్నిప్రమాదాల తర్వాత భవన నిర్మాణానికి అవసరమైన కలప ధరలను పెంచిన టింబర్ యజమానులు యీ సమితి భవన నిర్మాణ వస్తువుల ధరలను పెంచడాన్ని విజ్ఞప్తి చేసింది. పెంచిన రేట్లను వెంటనే ఉపసంహరించుకోవాలని సమితి ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం పన్ను ధరలను తగ్గించడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఈ సమితి జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేసింది.

విజయవాడలో నిత్యవసర వస్తువులు, బియ్యం, పప్పు దినుసులు, కిరోసిన్, పప్పులు గత 15 రోజులుగా 10 నుండి 30 శాతం పెరిగాయి. రూపాయి విలువ తగ్గింపు వలితితిని వ్యాపారులు వినియోగించు కుంటున్నారని యీ అఖిల ధరల నిరోధక అఖిలపక్ష సమితి తెలియచేసింది.

ధరలు విపరీతంగా పెరిగిపోవడానికి ప్రభుత్వ దివాళాకోరు విధానాలే కారణమనీ, స్వదేశ ఏమైనా వ్యాపారులు ధరలను పెంచి ప్రజలపై యింకా కష్టాలను ఎక్కించ వేయవద్దని యీ సమితి హెచ్చరించింది.

వెల్‌కం హోటల్ హేతుబహిత్తమైన ధరలను పెంచలేదనీ, హోటల్ యజమానులందరూ ప్రతి ప్లేటుకు 5 పైసలు పెంచాలని ప్రయత్నించడాన్ని ఖండిస్తూ ఈ సమితి ప్రజాసంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించింది.

చతుర్థ ప్రణాళికలో నీటి సరఫరాకు రు 371 కోట్లు

ప్రణాళిక సంఘం కేటాయింపునున్నట్లు వార్త

న్యూఢిల్లీ, జూన్ 21

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నీటి సరఫరాకొరకు చతుర్థ ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వం రు. 371 కోట్లను కేటాయింప వచ్చునని తెలుస్తున్నది.

ఈ కేటాయింపు తృతీయ ప్రణాళికా కేటాయింపుకు మూడింతలు ఉన్నది.

ప్రణాళికా అంతటికీ సంతృప్తికరమైన మేరకు నీటిసరఫరా, పారిశ్యద్ధ సౌకర్యాలను కల్పించడానికి యింత రెండు మూడు ప్రణాళికల కాలం పట్టుతుందని ఎంతైనా తీసుకొన్నట్లున్నది.

పట్టణ ప్రాంతాలకు పైపు సౌకర్యాలు కల్పించడానికి రు 1011 కోట్లు పెట్టుబడి అవసరమని ఆంధ్ర [illegible] గ్రామీణ ప్రాంతాలలో బావులు మరి సరఫరా సౌకర్యాలను కల్పించడానికి కనీసం రు. 600 కోట్లు అవసరమవుతుంది.

తగిన వర్షం తీసుకోవడానికి ప్రజలను సన్నద్ధులుగా పుంచడం లాంటి ఏర్పాట్లను చేయాలని సమితి నిర్ణయించింది.

వియత్నాం యుద్ధం చరిత్రలోనే ఆటవికం

ఉభయపక్షాలు సంధి ఇవ్వకపోతే రాయబారాలు సాధ్యంకాదని ఉథాంట్

ఐరాస, జూన్ 20

చరిత్రలోకల్లా మహా ఆటవికమయిన యుద్ధం వియత్నామ్‌లో జరుగుతున్నదని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడు పత్రికా విలేకరుల సభలో అన్నారు.

వియత్నాంలో పరిస్థితి చాలా క్లిష్టంగానే తీరి వున్నాక తాను మరోమారు కార్యదర్శి ఉండి. యిరుపక్షాలు పరస్పరం రాజీ పడకపోతే కనుచీకటిసంతరాలాం రాయబారం ప్రారంభించడం సాధ్యంకాదు." అన్నారాయన.

తాము మరల కార్యదర్శి పదవికి ఆశ్చర్యంగా పుండేదీ లేదనీ ఆయన ఎట్టి మొగమాటమూ లేకుండా స్పష్టంగా చెప్పారు.

సోవియట్ యూనియనుతో సహా అనేక దేశాలు వాటి ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఇప్పటికీ ఏమీ ఫలితం కనిపించకపోవడం పట్ల తాను తీవ్ర నిరాశకు లోనయినట్లు ఉథాంట్ అన్నారు.

(మిగతా 6 వ పేజీలో)

విశాలాంధ్ర

దేశంలో తాండవిస్తున్న ఆర్థిక అరాజకత్వం

రూపాయి విలువ తగ్గింపు వల్ల దిగుమతి సరకులకు సంబంధించిన ధరలు తప్పితే నిత్య జీవితావసరసరకులధరలుపెరగపలసిన అవసరం లేదనిప్రధానమంత్రి మొదలు ప్రతీ మంత్రివర్యుడూ ఉపన్యాసాలు చెప్పారు.

ధరలు పెరగకుండా ఖచ్చిత మైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకు దేశమంతటా సహకార స్టోర్సులు నెలకొల్పుతున్నామని అన్నారు.

కాని రూపాయి విలువ తగ్గించిన మరుక్షణం నుండి దేశమంతటా అన్ని సరకుల ధరలు విపరీతంగా పెరగడం ప్రారంభించాయి

దాదాపు అన్ని రాష్ట్రాలలోను నూటికి 10 వంతులనుండి 30 వంతులవరకు ఈ విధంగా ధరలు పెరిగినట్లు వార్తలు వ్యవహరుస్తున్నాయి. అసలు అనేక సరకులు మార్కెట్‌నుండి మాయమైనాయి. ప్రభుత్వం పత్రికలలోను, రేడియోల ద్వారాను ప్రకటిస్తున్న ధరలకు, వాస్తవంగా మార్కెట్లో ధరలకు ఎంత మాత్రం సంబంధం లేదు. ఈ ధరలప్రకటనలు హాస్యాస్పదంగా తయారైనాయి.

ప్రభుత్వం నెలకొల్పు దలచిన సహకార స్టోర్సులు ఎప్పటికి వస్తాయో, వచ్చినా ఎంతపరకు ఉపకరిస్తాయో ఎవరూ చెప్పలేరు. ఇవి ధరలను స్థిరీకరించగలవనే గ్యారంటీలేదు అటువంటి గ్యారంటీ ప్రభుత్వమే ఇవ్వడంలేదు. "ప్రభుత్వం తనకు చేతనైనంత వరకు మాత్రమే చేస్తుంద"ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అంటున్నారు.

అంటే దేశీయ సరకుల ధరలు పెరగవస్సు ప్రభుత్వంమాటమాత్రమైంది, ధరలు పెరిగితే ప్రభుత్వం అరికడు తుందన్నమాటఅంత కంటెబూటకంగా తయారైంది.

దీనినిబట్టి ప్రజలకు ఒక విషయం ఎన్నడూ లేనంత స్పష్టంగా అవగత మపుతూంది.

ఈ ఆర్థిక ధరల దోపిడీతో ప్రజలు ఎక్కడికక్కడ గగ్గోలు పడుతున్నారు. అసలే అంతంత మాత్రంగాఉన్న వారి కొనుగోలు శక్తి విపరీతంగా పడిపోయింది. ప్రజల హాహాకారాలు మిన్నుముడుతున్నాయి. అయినా, దిక్కూ మొక్కూలేదు.

ధరలను పెంచేవారిని ప్రభుత్వం ఏమీచేయలేదు. ప్రభుత్వ చర్యలు, ఉత్తర్వులు వారిని ఏమి చేయలేవు. అధిక లాభార్జన కోసం ఏఅక్రమమైనా అవలంబించవచ్చు. ప్రజలకు అన్యాయం చేయవచ్చు. దాహ ఏంగా కొల్లగొట్టవచ్చు సరసులు దాచిపేయవచ్చు అయినా అది చెల్లుబడి అయిపోదుంది.

మరి, నేడు దేశంలో ఉన్నది రాజ్యాగబద్ధమైన పరిపాలనే అసవచ్చునా: అయితే ప్రభుత్వానికిగల రాజ్యాంగాధికారాలేమైనాయి? అసలు ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తున్నదా? చేస్తే దేశం సలు మూలలా ఈ విశృంఖల ధరల విజృంభణ ఎందుకుసాగుతున్నది? దీనిని ఆర్థిక వ్యవస్థ అనాలా? అవ్యవస్థ అనాలా? ఇది ఆర్థిక అరాజకత్వం అని కారపోతే మరే మనిపిలవాలి:ఎవరుదీనికిబాధ్యులు?

ఇదే నేడు భారత ప్రజలందరి ముందు ప్రత్యక్షమవుతున్న ప్రశ్న.

దేశ ప్రజల అభిప్రాయంతో నిమిత్తం లేకుండా, దేశ సరసరసరస

రేడియో

గురువారం — జూన్ 23
శక 1888 ★ ఆషాఢ 2

విజయవాడ
357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, సుప్రభాతం,ప్రసారవిశేషాలు: 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా: 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్యగోష్ఠి: 7-00 తె. వా: 7-15 వి. రిలే; 7-45 గేయభక్తి గేయం: 8-00 అం. వా; 8-15 హిం.వా: 8-30 చల్లా కృష్ణమూర్తి శాస్త్రి: 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం - 12-30 కార్మికుల కొక్కలకు - హైదరాబాద్, రిలే: 1-00 క్లారినెట్; 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు; 5-35 హైదరాబాద్: వదె; 6-00 అం. వా: 6-05 వాద్యబృందం: 6-15 ప్రాం.వా: 6-25 ప్రస్తుతాంశం; 6-30 వందనీయులు; 7-00 తె. వా: 7-16 దీక్ష: 7-25 ముఖ్యప్రకటనలు: 7-30 తతంగం - రూపకం; 7-45 హైదరాబాద్: 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 చిత్రతరంగిణి; 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-30 హైదరాబాద్: రిలే; 10-30 అం. వా: 10-35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)
405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 ఆం. వా: 6-45 సూక్తిముక్తావళి; 6-50 వాద్యగోష్ఠి: 7-00 తె. వా: 7-15 వి. రిలే; 7-45 గేయభక్తి గేయం; 8-00 అం.వా: 8-15 హిం. వా: 8-30 వి. వరె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు - గల కార్మికుల సమస్యలు- ప్రసంగం: 1-00 స్త్రీలకు- ఉర్దూ: 1-30 ఆం. వా: 1-40 చిత్రవల్లరి: 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన: 2-10 ఉ. వా: 2-20 నారాయణరావ్ వ్యాక్: 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 స్థానిక ప్రకటనలు, 6-35 గ్రామలక్ష్మి: 6-50 బాలవిహార్; 6-00 ఆం. వా: 6-05 ప్రాం. వా-ఉర్దూ (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-15 ప్రాం. వా: 6-25 ప్రస్తుతాంశం: 6-30 వ్యావసాయిక విషయాలు: 7-00 తె. వా: 7-15 దీక్ష; 7-25 ముఖ్య ప్రకటనలు: 7-30 వి. రిలే; 7-45 రాగం, తానం, పల్లవి: 8-30 రేడియోన్యూస్ రీల్; 8-40 లలిత సంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా; 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము - తెలుగు - (తుల్సక్ 1 వ భాగం): 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (బి)

కడప
333.3 మీ. (900 కిలో సై.)

సాయంత్రం 5-30 నుండి రాత్రి 10-35 వరకు కనిపారములు మాత్రము

విశాఖపట్నం
322.6 మీ. (930 కిలో సై.)

సాయం 5-30 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ. (3355 కిలో సై.)
[హైదరాబాద్ మాత్రమే]

ఉదయం: 6-00 హై.ఎ.వరె; 7-45నమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)
[హైదరాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వరె. 1-00 ఆర్. స్వామినాథన్; 1-30 హై. ఎ: వరె; 2-10 గానసుధ; 2-20 హై. ఎ. వరె; 2-30 ప్రసార సమాప్తి:

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5-30 హై. ఎ. వరె; 7-00 తె. వా: 7-15 హై. ఎ. వరె; 9-15 ఆంగ్లం; 9-30 హై. ఎ. వరె: 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసారసమాప్తి;

మద్రాసు - (బి)
211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6-00 వందేమాతరం, పంగళగానం; 7-00 తె.వా:(193.5మీటర్లపైగాదా;) 7-15 సంగీత పంజరి; 7-30 పప్పీరుల తిరుముదై: 8-00 అం. వా: 8-15 సమాప్తి.

మధ్యాహ్నము: 11-55 ప్రాంతీయ వెయిదినగళ్; 1-00 పాశ్చాత్య సంగీతం: 1-30 అం. వా: 1-40 హిం. వా: 1-50 తె. వా. 2-00 మహిళా మండలి; 2-30 సమాప్తి.

(5-30నుంచి6-40వరకు 60.98 మీ.పైగూడా)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆం. వా: 6-05 ప్రాంతీయ వెయిదినగళ్; (193.5 మీటర్లపైగాదా) 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; 6-40 గోటు వాద్యం: 7-00 తె.వా: 7-15 వాద్యసంగీతం; 7-30 గీతచూలిక; 8-00 ఆంగ్లం; 8-15 అంజలి; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-45 విరాపు సంగీతం; 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం - తుగ్లక్ - తెలుగు: 10-30 అం. వా: 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

పశ్చిమగోదావరిజిల్లా, వీరవరంతాలూకా వీరవాసరంలో గల శ్రీ బాపూజీ వెనుకబడిన తరగతుల బాలుర హాస్టల్‌లో కాపు, తెలగ, శెట్టి బలిజ మరియు హరిజన, గిరిజన వెనుకబడిన బాలురకు, తదితర పేద విద్యార్థులకు ఉచిత భోజనవసతి సౌకర్యములు కలవు. ఈ ఏర్పాటునందు చేరగోరు విద్యార్థులు తమ దరఖాస్తులను "శ్రీపాలా అదినారాయిణ కాలక్షేపర్ మేడక ఉదిన తరగతుల బాలుర హాస్టల్, వీరవాసరం"కు చేరేలాగున పంపించవలెను.

సోపలిజం ఏర్పాటుకై యువజనులు వహించ తగిన క్రియాశీల పాత్ర

సికింద్రాబాద్ యువజనసభలో అ.భా. యువజనసంఘ అధ్యక్షుని ఉద్బోధ

సికింద్రాబాద్, జూన్ 19

జాతిని శక్తివంతంగా నిర్మించటంలోను, దేశంలో సోషలిజాన్ని స్థాపించటంలోను యువజనులు క్రియాశీలపాత్రను నిర్వహించాలని సికింద్రాబాద్, కాంటొన్మెంటు ప్రాంతాలకు చెందిన యువజన సంఘం ప్రథమ సమావేశంలో అఖిల భారత యువజన సంఘ అధ్యక్షులు శ్రీ కారదామిత్రా ఉద్బోధించారు.

జూన్ 12 న ఇక్కడ మహబూబ్ కాలేజ్ హైస్కూల్ గ్రౌండ్సులో శ్రీ ఏ. శ్రీరాములు అధ్యక్షతను జరిగిన ఈ సమావేశానికి, శ్రీ మిత్రా ప్రారంభోత్సవం చేశారు.

కాచనసభకో ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ చేమూలవల్లి శ్రీకృష్ణ ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆత్మగౌరవాన్ని, స్వాతంత్ర్యాన్ని పణంగా ఒక్కటుకూ పెట్టుబడిదారీ విధానం వైపు పయనిస్తూ వున్నదని విమర్శించారు. ఇందుకు ఉదాహరణగా భారత - అమెరికా విద్యాసంస్థ ఒప్పందం, రూపాయి విలువ తగ్గింపు మొదలగు చర్యలను పేర్కొన్నారు. ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించేందుకు యువజనులు పోరాడాలని ఆయన చెప్పారు.

సమావేశ ప్రారంభంలో హైదరాబాద్ డెమోక్రాటిక్ యూత్‌లీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రతాపరెడ్డి యువజన పతాకను ఎగురవేశారు.

సమావేశం కన్వీనరు శ్రీ పెంటారెడ్డి అతిథులకు, ప్రతినిధులకు స్వాగతంచెప్పారు.

శ్రీ ఎ. శ్రీరాములు తమ అధ్యక్షోపన్యాసంలో యువకులు స్థానిక సమస్యలపై పోరాడాలి. స్థానిక ప్రజలకు సహాయం చేయాలని, వరసా మందిరాలను, స్పోర్ట్సు క్లబ్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు.

సాయంత్రం సమావేశంలో ఆంధ్రప్రదేశ్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావు ప్రసంగించారు.

సామ్రాజ్యవాదులైన అమెరికన్లవల్ల మన విద్యారంగం కలుషితమయ్యే ప్రమాదం వుంది గావున భారత - విద్యాసంస్థ ఒప్పందాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని సమావేశం ఒక తీర్మానంలో కోరింది. భారతీయ విద్యారంగపు స్వేచ్ఛను ఈ భారత -అమెరికన్ విద్యా సంస్థ అవరోధమని తీర్మానంలో తెలిపారు.

అత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు సతమతమవుతున్నారని. ఇందుకు తోడు ఆర్థ్రోయిపన్ను అదనపు భారాన్ని కలిగిస్తున్నదని, ఆర్థ్రోయి పన్నును రద్దుచేసి ప్రజలపై భారం తొలగించాలని సమావేశం కాంటొన్మెంటు బోర్డును విజ్ఞప్తిచేసింది. ఈపన్నురద్దువల్లవచ్చేఆదాయాన్ని భర్తీ చేయటానికిబోర్డు ప్రభుత్వసహాయాన్ని కోరాలని సూచించారు, పబ్లిక్ లిబరెన్స్, మరుగుదొడ్లు, కమ్యూనిటీహాల్సు, పార్కులు గ్రంథాలయాలు నెలకొల్పాలని కాంటొన్మెంటు బోర్డును, బోర్డుకు సమావేశం విజ్ఞప్తి చేసింది.

విద్యుద్యోగ సమస్య యువజనులను నేడెదుర్కొంటున్న ప్రధాన సమస్య అని, ఉద్యోగ వసతులు కల్పించటంలో ప్రభుత్వం విఫలమయిందని, భారీ పరిశ్రమలు, వ్యవసాయ ప్రాజెక్టులు నిర్మించటంవల్ల విద్యాసంస్కరణలు చేయటంవల్ల ఉద్యోగ వసతులు ఏర్పడగలవని, ప్రభుత్వం అందుకు చెంటనే పూనుకోవాలని కోరారు.

ఈ సమావేశంలో ఈ దిగువవారిని కార్య నిర్వాహకవర్గంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ ఆర్. ఆర్. రంగారావు
కార్యదర్శి: శ్రీ కె. పెంటారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి: శ్రీ ఆనందరాజ్.
కోశాధికారి: శ్రీ కేవల్‌సింగ్, ఇతర సభ్యులు: శ్రీ ఏ. శ్రీరాములు, డాక్టర్. మల్లిక్, శ్రీ మహేంద్రరావు, శ్రీ కాయిలెద్ది శ్రీ కె. డి. జాన్. శ్రీ వి. జె. పాల్, శ్రీ ఎం. లక్ష్మణరావు.

ఫ్రాన్స్ అణ్వాస్త్ర పరీక్షలకు వ్యతిరేకంగా ప్రదర్శన

పారిస్, జూన్ 20

దక్షిణ పసిఫిక్ సముద్రంలోని టాహితీ దీవులకోని ఆహితీని ఫ్రాన్సు తాను కొత్తగా జరిపే అణుపరీక్షలకు వ్యతిరేకంగా సుమారు పదిహేనువందల కార్మికులు, సైనికులు, అధికార్లు నిరసన తెలియజేస్తూ చుట్టూముట్టారు.

తాహితీలోవు ఆధునిక పద్ధతులపైన విస్ఫోటనపరచబడింది. ఆ దీవిలో కొత్తగా ఒక సైనికి కేంద్రం రూపొందించి స్థానిక ఆడిరి. పలితంగా అక్కడ భూములు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.

ఈ దీపుల స్వభావాన్నిబట్టి, యీ దీపుల లోకి గృహనిర్మాణాలకు కావలసిన సామగ్రిలోపాటు ప్రతిపుట్టపూ సుమారు 17 వేల కిలో మీటర్ల దూరంలోవున్న ఫ్రాన్సునుండి తీసుకురావలసివుంది.

ప్రధాన మంత్రి శ్రీనగర్ సందర్శన

శ్రీనగర్, జూన్ 19

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు శ్రీనగర్. పారి జిల్లాలో పర్యటించారని యిక్కడ తన చేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఉత్తర ప్రదేశ్‌లో పర్యటనను పవిన్న శ్రీమతి ఇందిరాగాంధి దోపిడుండి హెలికాప్టర్‌లో శ్రీనగర్ వెళ్ళారు.

నందిగామ తాలూకాలో దొంగ ఓటర్ల నవెోదు

నందిగామ, జూన్ 20

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా కాంగ్రెసు నాయకులలో ఒక ముఠా తారతమ్యరహస్యంగా కమ్యూనిస్టుపార్టీ ఓటర్లను తగ్గించేందుకు వాస్తవంగా నందిగామ నియోజకవర్గంలో ఓటర్లు కానివారిని ఓటరుగా నమోదు చేయించటకు ప్రయత్నించుచున్నారని తెలియ్తున్నది. కనీసం 3 లేక 4 వేల ఓట్లనైనా మార్పు చేయాలని నిర్ణయించారని తెలుస్తుంది.

అభ్యంతరములుకూడా, చెప్పులతగానీ జూలై 3 వ తేదీ చివరిరోజు.

అందువలన గ్రామాలలో కార్యకర్తలు ఆయా గ్రామాలలో ఏమి జరుగుతున్నదో పరిశీలించి తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుకు తెలియజేయాలని యింకా చేర్పించవలసిన అభ్యంతరములు వున్నచోటాని వెంటనే కనిలి పూర్తిచేయించాలని. నంది గామ సమితి ఆఫీసులో రెండు రోజులు ముందుగా తెలియచేస్తే 6. 7 నమూనా ఫారాలు కార్యకర్తలకు అందజేయబడుతా యని తెలియజేస్తూ శ్రీ యిసుగంటి కోశ్వేర రావుగారు కార్యకర్తలకు తెలుపుకున్నారు.

రాజమండ్రిలో శ్యామలాంబగుడిప్రాంతంలో పాకల పీకివేత

రాజమండ్రి, జూన్ 19

రాజమండ్రి శ్యామలాంబ గుడి నెంబరులో శ్యామలాంబ రోడ్డు ప్రక్కగా 14 వ వార్డులో వున్న మహమ్మదీయుల దర్గా శ్మశానం భూమిలో సుమారు 40 సంవత్సరములనుండి నివసి శ్మశానం దర్గా ట్రస్టీలు వారికి అద్దెలు చెల్లించుకొంటూ వండల కుటుంబాలవారు నివసించేవారు. వారంద రినీ వెళ్ళగొట్టుటకుగాను అద్దెలు పుచ్చుకో కుండా రేపు మాపు అని త్రిప్పి చివరకు అద్దెలు ఇవ్వటం లేదని నెపంబెట్టి కోర్టు ద్వారా యీ కొంపలను తీయించి వేశారు.

ఈ లోగా కొంతమంది స్వార్థపరులు ఈ దర్గా ట్రస్టీవారికి సినీమాహాలు కట్టుటకు ఒప్పందం కుదిరించారు.

ప్రజలకు నివేశన స్థలాలు దొరకక దూర ప్రాంతాలకు వెళ్ళి వారి వారి పని పాట్లకు అనుకొన్న సమయానికి అందుకోలేక పేద మధ్యతరగతి ప్రజలు బాధపడుతుంటే ముఖ్యమైనకూడలి స్థలాలకు అందుబాటులో వున్న ఇట్టి ప్రదేశంలో సినీమా హాలు నిర్మాణం ఎంతవరకు సబబు అంటున్నారు.

కనుక సమస్య దర్గాట్రస్టీవారి స్థలాన్ని రాజమండ్రి మునిసిపాలిటీవారు ఏదైనా ఒక స్కీమువేసి ఎక్కయిచేసి పేదప్రజానీకానికి ప్లాట్లుక్రింద విభజించి ఆమ్మితే ఒక మూతన కాలసీ ఏర్పాటు అగును. కొన్ని వందల మటిబీకులకు నివవసిక చూసెనవారగు దుదు. కాన ఈ సినీమాహాలు నిర్మాణానికి పర్మిషన్‌ను అవుచేయించవలసిందిగా జిల్లా కలక్టరును రాజమండ్రి మునిసిపల్ సెక్రటరీని తదితర మునిసిపల్ అధికార్లనుకోరుచూ. ఆయా చుట్టు ప్రక్కల నివసించే ప్రజలు మహజర్లు పెట్టుటకుగాను సంతకాలు సేకరణ కూడా జరుపుచున్నారు. (వి. వి.)

సైగాన్‌లో నిరశన దీక్ష విరమించిన బౌద్ధ సన్యాసి

పారిస్, జూన్ 19

వియత్నాంలో అమెరికా అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా నిరాహారవ్రతం కొన సాగించి గతవారమే ఉపసంహరించుకొన్న బౌద్ధసన్యాసి యిప్పుడు పూర్తిగా కోలుకున్నట్లు సోటి రాత్రి యిక్కడొక బౌద్ధుల ప్రతినిధి తెలియజేశారు.

సైగాన్‌లోని తనపై వారు తుత్తరపు చేసినమీదట 10 రోజుల తర్వాత ఆ బౌద్ధ సన్యాసి నిరాహార వ్రతాన్ని విరమించుకున్నాడు.

బౌద్ధ సన్యాసి ఆహారం లేకపోవుటవల్ల మూర్ఛ చెందుటచే, నిరాహార వ్రతం ఉప సంహరించుకోవలసిందిగా అతనిపైవారు ఒత్తిడిచేశారు.

ఈ తరువాత 142 మంది కార్మికుల పేర్లతో ఒక కరపత్రం తెచ్చారు. కాల అందులో పేర్కొనబడినవారిలో కొందరు మాత్రమే కరపత్రంగురించి తెలియనివారిని గడిపారు. ఇంకా ఎవరికీ తెలియక ఉన్నారు. వారిని 11-6-66 వ తేదీన దక్కుమ్ము అన్నమ్ము. దాపర్లు రాపుతీర్చం వగైరా 21 మంది కార్మికుల పేర్లతో పురియొక కరపత్రం పచ్చినది. స్టేట్ యూనియన్ సభ్యత్వ పుస్తకాలమీద ఏ ఒక్కరు సభ్యులుగా చేరవద్దని ఆ కరపత్రములో చెప్పారు. విచిత్ర మేమంటే ఆ 21 మందిలో 9 మంది ఇప్పటికే స్టేట్ యూనియన్‌లో సభ్యులుగా చేరియున్నారు. స్టేటు యూనియన్ లో చేరియుండి అందులో ఎవరూ చేరవద్దని ఎలా చెప్పగలుగుతున్నారో వారినే అడగాలి, పచ్చి మోసం అంటే ఇంతకన్నా మరి ఏముం టుంది? అన్ని కరపత్రములలోను మా యూనియన్ కార్యకర్తి శ్రీ పెన్మత్సా శ్రీరాములుగారు నియతుడని, కార్మిక

ఇద్దరు రైల్వే శ్రీ కార్మికుల నిరశనదీక్ష

ఏకారణంలేకుండా పనినుండి నిలపినందుకు

గుంతకల్, జూన్ 19

గుంతకల్లు రైల్వే డిపార్టుమెంటులో పది సంవత్సరాలుగా పనిచేస్తున్న ఇద్దరు శ్రీ కార్మికులను రైల్వే అధికారులు నిష్కారణంగా పనినుండి నిలపినందున, వచ్చేనెల వారు జూన్ 20 నుండి నిరాహారదీక్షను ప్రారంభిస్తున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కమ్యూనిస్టుసమితి సభ్యుడు శ్రీ బి. టి. పక్కీరప్ప, పట్టణ కమ్యూనిస్టు సమితి సభ్యుడు శ్రీ అవారిగార్లు క్రింది ప్రకటన చేస్తున్నారు.

శ్రీమతి మదార్ బ్రహ్మ, శ్రీమతి యల్లమ్మ అను వారు 10 సంవత్సరాలుగా రైల్వే ఇంజనీరింగు డిపార్టుమెంటులో ఇ. ఎల్. ఆర్. గా పనిచేస్తూ పి. పి. సి (ఎ. పి.) స్కేలు అనుభవించుచున్నారు. ఇందులో ఒక ఆమెను రైల్వే చాకిరీ కాలములోనే 5 మంది పిల్లలైనారు. భర్తలు రైల్వే స్త్రీనముగా పనిచేస్తూ విచ్చెక్కిన ఎక్కడికి పోయినాడో తెలియదు. అయినా రైల్వేలో పని చేస్తూ మీర్జాడబ్బు పోసుకుంటున్నారు.

గుంతకలు ఎం. జి. పి. డబ్లు బి. 27-4-66 తేదీ నుండి ఉన్నదున్నట్లుగా రైలు యిరువురి శ్రీ కార్మికులను పనినుండి విరిసినారు. అడిగితే అంతే పొమ్మన్నారు, రైలు అధికారులైన ఎ. ఇ. డి. ఇ. ఎన్.. డి.పి.ఒ., డి.యస్.మరియు జి. ఎం. గార్లకు మహజరు పంపుకున్నారు. దానిపై ఎవ్వరో తెలిసే అంతవరకు వారిని గురించి అలనా, పాలనా చేసిన పాపానపోలేదు.

పనిపుంది నిలుపునప్పుడు ఏలాటి కార్మిక చట్టాలుగాని, పారిశ్రామికతగాదాలచట్టంగాని, కడకు రైల్వేబోర్డు జారీ చేసిన సర్కులర్ గాని పాటించవలసిలేదు, కనీసము కార్మికుల సర్వీసు లిస్టు క్రమము మేరకైనా ఉండవలసి లేదు. పోనీ గుంతకల్లు డివిజనులో ఇ. ఎల్. ఆర్. రోజు కూలివారు ఇ. ఎల్. ఆర్. (ఎ. పి.) జీతాల కార్మికులు వేలకొలది పని చేస్తూనేయున్నారు. ఉన్నవారేగాక, ఇంకా ఎంతోమందిని చేర్చుకోవలసిన అవసరము కూడా యున్నది. మరి రైలు ఇద్దరి శ్రీ కార్మికులను ఎందుకని పనినుండి నిలిపినట్లూ అనుభవములో తెలుస్తున్నది. యేమిటంటే ఏ అధికారికి ఎప్పుడు ఏమి తోస్తే అప్పుడు సర్వాధికారిగా, రూల్సును పాటించకుండా దానినే చేయడం జరుగుచున్నది. అందుకొరకే ముఖ్యమైన రైల్వే పరిశ్రమలో ఎన్నో అక్రమమైన పనులు ముఖ్యముగా గుంతకల్లు డివిజనులో కొనసాగటం పరిపాటైనది.

ఏ కారణము లేకుండా నిట్టు నిలుపుగా నిలిపితే, ఈ శ్రీ కార్మికుల పరిస్థితి ఎట్లా వుంటదో ఆలోచించాలి. ఈ పరిస్థితిలో గత్యంతరములేక రైల్వే అధికారుల పుణ్యమా! అని, ఏట్లలు తాము ఉపవాసాలతో కృషించి ఎవరికి తెలియక ధనిపోవుట కంటే గుంతకల్ డి. ఎస్. ఆఫీసు ముందే జూన్ 20 నుండి నిరాహార వ్రతము ద్వారా చనిపోదామని నిశ్చయించుకొన్నారు.

యాబై, అరవైవేల జనాభాతో ముఖ్యముగా ఐదువేల రైల్వే కార్మికులున్న ఈ పట్టణములో ఇద్దరు శ్రీ కార్మికుల, వారికి జరిగిన అన్యాయానికి, నిరాహార దీక్ష పూనడం క్షేపకరమైన విషయముకాదు. కనుక రైల్వే అధికారులు పరిస్థితి విషమించడానికి పీలులేకుండా వారి పనులు వారి కివ్వాలని ఈ శ్రీ కార్మికుల న్యాయమైన కోర్కెలను, రైల్వేకార్మికసంఘాలు, పట్టణములోని ఇతర కార్మిక సంఘాల ప్రజలు బలపర్చాలని కోరుతున్నాము.

బళ్లేరియాలో కళాకారులపై ప్రోత్సాహం, రక్షణ

కళాకారుల సహాయార్థం ప్రతి సంవత్సరం 100.000 లీవా (ఒక లీవా నాలుగు రూపాయలతో సమానం) డబ్బును బళ్లేరిలూలో కేటాయిస్తారు. ఈ డబ్బు కాంట్రాక్టులు, అప్పులు, వ్యవసాయపు ఖర్చులు మొదలగు వస్తుల క్రింద బళ్లేరియా కళాకారుల సంఘ సభ్యులలో దాదాపు అయిదు వందల మందికి ముట్టజెప్పబడుతున్నది. కొత్త స్టూడియోలను నిర్మించడానికి, పాత వాటిని పునరుద్ధరించుకోడానికి - ఒక్కొక్కరికి - అవసరమయినవారికి వేయి లీవా చొప్పున ప్రత్యేక రుణాలను ముంజూరు చేస్తున్నారు. పర్వత ప్రాంతములోను, సముద్ర తీరము లందును గల విహారకేంద్రాలలో తమ నెలవు దినాలను చాకగా, హాయిగా వెళ్ళబుచ్చుకొనే ఏర్పాట్లను కళాకారుల సంఘం చేస్తుంది. ఈ సంఘపు శాఖలు విదిది కేంద్రాలలో దాదాపు 600 కళాకారులు విశ్రాంతిగా గడిపారు. బళ్లేరి రూపే అనేక ప్రవర్తన భవనాలు ఈ బళ్లేరియా కళాకారుల సంఘపు ఆధీనంలో వున్నాయి. వ్యక్తిగతంగా, సామూహికంగాను కళాకారులు యీ ప్రవర్తనశాలలో తమ ప్రవర్తనలను దిద్దుకొందరీ ఏర్పాటు చేసూపుటారు.

వృద్ధాప్యంలో తమ జీవనాన్ని సుఖంగా గుమపుకోవడానికి వీలుగా వారికి భృత్యం పుంజూరు చేయబడుతుంది. పురుష కళాకారుడు 60 సంవత్సరాల వయస్సునుండి, స్త్రీ కళాకారులయిన 55 సంవత్సరాల వయస్సు నుండి 100 లీవా చొప్పున పెన్షను చెల్లించబడుతుంది. అయితే ఈవిధమైన వీరు తయారుచేసిన చిత్రముల అమ్మకంద్వారా వచ్చినదానిని సోషలు యిన్సూరెన్సులో జమచేసి అందుంది తీసియిస్తారు. అయితే ఆశక్తులుగానున్న మరీ ముసలి కళాకారులకు కూడా యిదే నిధినుండి పెన్షన్లు పుంజూరు చేస్తారు.

శ్రీశ్రీలు

8 స్టాండర్డు పరీక్ష తప్పిన విద్యార్థులకు చారుణమైన శిక్ష

మహాశయా,

8 వ స్టాండర్డు పరీక్ష తప్పేందుకు అనేక కారణా లున్నాయి. పాఠశాలలోని అనేక లోట్లు, ఆలవికాని పీబడ్. తిక మక కను కలిగించే వ్రశ్నావయిత్వాదులలో చేరిన విష వలయవ్రకము, దాని నుండి హోరాహోరిగా పోరాది 11 నుండి 12 ఏండ్ల పసిపూలకు బయటపడలని పుంది. వారిశక్తి బ్రోవితలకు మించినదే ఆనిలిఖిన్ 8 వ స్టాండర్డు పబ్లిక్ పరీక్షలో నూటికి నూరుపాళ్ళు విద్యార్థు లుత్తీర్ణులగుట లేదు. కాపున ప్రతి సంవత్స రం తప్పిపోవు సాంప్రదాయం విద్యా ప్రణాళికలో ఒక అంశము. మూతనంగా యేర్పడిన పరిస్థితుల దృష్ట్యా ఇన్‌టిగ్రేటెడ్ విద్యావిధానంలోని సమవ్యయం కొరకు అప్పర్ ప్రైమరీ పాఠశాల లుద్భవించినవి. దీని దృష్ట్యా నెకండరీ పాఠశాలలోను ఒకే విధానం అనుసరణకొరకు 8 వ స్టాండర్డు ఎత్తి వేయడం జరిగింది. దీని పరిణామాలు దారుణంగా పీర్పడినవి.

హైస్కూళ్ళలో 8 తరగతి తప్పినవారికి మరల పరీక్ష పెట్టి IX తరగతికి పోవునట్లు సదుపాయం ఏర్పాటు చేయబడింది. తప్పిన వారి పరిస్థితి అతిదారుణం. ఉదాహరణ మూలకంగా తెలియజేసిన దాని వీక్షణం సునిశితముగా అవగాహనగుము. ఒకే యింటిలోని విద్యలు ముగ్గురు ఒక విద్యార్థిని VIII స్టాండర్డు లేక VII తరగతిలోండవవిద్యార్థిని VII మరొకరు VI తరగతి చదువుచున్నారను కొందము. అదృష్ట వశాత్తు కొత్త VII, VI తరగతులు చదువు విద్యార్థులియుపుడు ప్యానులు అన్న, పెద్దవాడు VIII స్టాండర్డు లేక VIII తరగతి తప్పిన వారి మనోభావములు బాగుగ చదివిన అన్న ఎంత మానసిక బాధపడునో ఊహించవలసి కానిది. ఆ విద్యార్థి చిన్న తమ్ముడు అనగా VI వ తరగతి ఉత్తీర్ణుడై VII లో ప్రవేశించువానితో చదువవలసి యుండును. అనగా రెండు సంవత్సరములు వెనుకకు నెట్టబడెను. అందువలన విద్యమాని అల్లరిగా తిరుగుటను దారితీయుటగాని చదువు టకు దోహదము కలుగచేయుటకాదా ఇదేనా మన ప్రభుత్వము చిన్నారికోరకాంపై ప్రయోగం చేయడం.

బాలురపై ప్రయోగించు ప్రయోగములు యింత తీవ్రముగ ఉంటుట విద్యలపై పగటి కలలుగన్న తల్లి దండ్రులకు భావి జీవితము నకు తీరని కళంకం.

ఈ బాధను నివారించుమార్గములెండు.

1. 8 వ స్టాండర్డు పబ్లిక్ పరీక్ష యింక కొంత కాలము జరుపడం భావ్యం. పాత IX, X XI తరగతులు కొంత కాలము జరుపుట న్యాయముకాదా.

2. హైస్కూళ్ళలో 8 వ తరగతి తప్పిన విద్యార్థులకు కలుగజేసిన సౌకర్యం అనగా మరల పరీక్షపెట్టి పై తరగతికి పంపు సౌకర్యం 8 వ స్టాండర్డు పబ్లిక్ పరీక్షతప్పిన విద్యార్థుల మ్యాకులు వారికి తెలియజేసి వారికి ఒక పరీక్షపెట్టి IX వ తరగతిలో చేరుట కవకాశము యివ్వడం పక్షపాతం చూపరుండా ఒకే స్టాండర్డు వారికి న్యాయం చేకూర్చినట్లగును. ఇప్పటికి కాలం మించి పోలేదు. త్వరలో డైరెక్టరుగారు సముచిత నిర్ణయం చేయుచురని కోరుతున్నాను.

ఇట్లు
జ. వెంకటనరసయ్య
డాయింట్ సెక్రటరీ
డిస్ట్రిక్టు టీచర్సు గిల్డు, కడప.

''బి'' క్లాసు ఆయుర్వైద్యులు

మహాశయా,

ఆంధ్ర ఆయుర్వేదబోర్డు వారిచే 10 సంవత్సరములు అనుభవముగల ఆయుర్వేద వైద్యులు రిజిస్ట్రేషన్ పొంది బోర్డువారిచే నిర్వహించిన పరీక్షలలో కృతకార్యులైన "బి" క్లాసు ఆయుర్వేదవైద్యులు వేలాదిమంది ఉన్నారు.

వీరిలో కొద్దిమందికి మాత్రమే క్రిందటి సంవత్సరం ఉద్యోగములు లభించినవి మిగతావారు నిరుద్యోగులుగా ఉన్నారు.

త్వరితగతిని ప్రతి గ్రామములోను, ప్రతి పట్టణ మాయిమూల పేటలలోను ఉచిత వైద్యశాలలను పెంచి, ఈ వైద్యులను నియమించినచో వీరి నిరుద్యోగ సమస్య తీరును, ఇట్టి ఏర్పాట్లు చేయవలసినదిగా ప్రభుత్వమును ఆంధ్ర, ఆయుర్వేదబోర్డువారిని, మునిసిపాలిటీని జిల్లా పరిషత్, పంచాయితీ సమితులను కోరుచున్నాను. ఇట్లు,

యద్దనపూడి లక్ష్మీనరసింహారావు,
"బి" క్లాసు ఆయుర్వేదవైద్యులు
విజయవాడ-3.

జీవితభీమా ఏజంట్లు

మహాశయా,

జీవితభీమా కార్పొరేషను మచిలీపట్టణము డివిజనునందు భీమా వ్యాపారము అభివృద్ధి చెందిన కొండీ. అందు పనిచేయుచున్న ఏజంట్ల యొక్క స్థితి నానాటికి దిగజారిపోతూ యున్నది. ఏజంటే భీమా కార్పొరేషనుకు పునాదులవంటి వారంటూ ధర్మోపన్యాసము లొనగే అధికారులు యీఏజంట్లమెూ ఆద రాభిమానములు జూపకయుండుటచోచనీయం. గుంటూరు బ్రాంచీలోని ఏ జంట్లస్థితి అతిదైన్యముగా మారిపోయిన దనుటలో అతిశయోక్తి కానేరదు.

ఒక వైపు నిత్యావసరమైన ఆహారవస్తు వుల ధరలు ఆకాశ మంటుతూయున్నా జీవన వ్యయము పెచ్చు పెరిగి పోతూ యున్నను, కష్టించి అనేక శ్రమలోద్రి భీమావ్యాపారము తీసుకవచ్చి యిచ్చే ఏజంట్లకు మాత్రము కమీషను ఏమీ పెరగలేదు కదా! స్వల్పమైనను ఏ నెల కానెల కమీషను సక్రమముగా యివ్వరు. కనీసము రెండు నెలల కొకసారయినా యివ్వవచ్చును. లాటరీ స్కీముకు క్రిందయున్న పాలసీలకు, ఇతర బ్రాంచీలనుంచి రావలసిన కమీషను విషయము వేడుగా చెప్పనక్కర లేదు. ఈ కమీషనుపైనే ఆధారపడి జీవించే ఏజంట్లు వస్తులచేయవలసిరాలేదు. ఆఫీసుల చుట్టు తిరుగ వలసిండేసు. అధికారుల దయా దాక్షిణ్యములపై ఆధారపడ వలసిండేసు. కాని మరో మార్గము కానరాదు. వుత్తరము లకుగాని, పెలిగ్రాములకుగానితగు సమాధాన ముఖ నెలల తరబడిరావు.

మరియు ఏజంట్లకు ప్రావిడెంటు పండు లేదు. ఉచిత పాలసీలులేవు. గృహాలు లేని వారికి ఇంటి సహాయము శూన్యము. ఎట్టి సౌకర్యములూ కలుగజేయడంలేదు సరికదా కొన్ని బ్రాంచీ ఆఫీసులలో ఏజంట్లు వుండుటకు వసతిలేదు త్రాగుటకు నీర

దేవరకొండ తాలూకాలో తీవ్రంగా పశుగ్రాసం కొరత

దేవరకొండ, జూన్ 20

నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకాలో కరువు ప్రమాదం తీవ్రరూపు దాల్చినది. రోహిణీకార్తె వెళ్ళి మృగశిర కార్తె ప్రవేశించినప్పటికి వర్షపు చినుకు లేదు. రైతులవద్ద కొద్దిగా పున్నగడ్డి పూర్తి అయింది. ప్రభుత్వం తెచ్చిపెట్టినగడ్డి పూర్తిగాఅయిపోయినది. గ్రామాలలో గడ్డి మిగులుపున్నరైతులు లేదనే అమ్మివేశారు. ఇప్పుడు గడ్డికొరత తీవ్రమైనది

ఆహారపాయలకు కట్ట అయిన బొరికే స్థితిలేదు. ప్రభుత్వము గడ్డికొరకు తాలూకా అంతటికిగాను ఆరవైవేల రూపాయలను మంజూరు చేశారు. గడ్డికొరకు తహశీల్ కార్యాలయానికి వచ్చినవాళ్ళందరు దరఖాస్తులు వచ్చినవి. దరఖాస్తు 1 కి యాభై రూపాయలు ప్రకారం ఆరువందల దరఖాస్తులుమాత్రమే మంజూరు ఇచ్చారు. ప్రతి రైతు దరఖాస్తువు పదిరూపాయలవరకు ఖర్చుచేశారు. అయిన ఇంతవరకు డబ్బు పంపడం జరగలేదు.

వ్యవసాయం దాపుల పూర్తిగా ఎండిపోవడంవల్ల దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు 1 కి 100 రూపాయల ప్రకారం మొత్తందరఖాస్తులను మంజూరు ఇచ్చాను. మిగతా 300 వందల దరఖాస్తులు పెట్టుకున్న రైతులు నిరాశాహృదయంతో దరఖాస్తు 1 కి 20,30 రూపాయలు ఖర్చుచేసి ఇంటిముఖం పట్టారు.

ఇంకా గడ్డికొరత దాపుల పూర్తిగా గురించి దరఖాస్తులు వచ్చివున్నవి.

తీవ్రపరిస్థితిలో వున్నాయని గుర్తిస్తాన 210 గ్రామాలువున్న తాలూకాకు 60 వేలు మంజూరుచేస్తే ఏడక్క ప్రాంతమున పరిపోషణంలేదు.

కనీసం గడ్డికొరకు 1 లక్ష. వ్యవసాయ దాపుల పూర్తిగా గురించి మరో లక్షరూపాయలు మంజూరు ఇవ్వడం అవసరం. దూరప్రాంతాలనుండి గడ్డి తెప్పించి తక్షణమే సప్లయి చేయాలి.

ఆహారధాన్యాల ధరలు రోజురోజుకి పెరిగిపోతున్నవి. గ్రామాల్లో కూడా తిండి కొరత ఏర్పడినది. ప్రతి గ్రామపంచాయతీ గ్రామానికి చొకధాన్యముడిపో నెంకొల్పాలి. 100 రూపాయల డిపాజిట్ లేకుండ 50 రూపాయల రైతు నెస్సుద్వారానే ధాన్యపు షాపులకు అనుమతి ఇవ్వించాలి.

పంచనిటి దాపులో పూడికె తీయించుటకు దేవరకొండ చింతవల్లి రెండు సమితులకు 34 వేలు మంజూరు ఇచ్చారు. ప్రతి గ్రామానికి 10-20 వరకు వున్నవి. మంచినీరు దొరక్క 5. 6 ఫర్లాంగుల నుండి నీరు తెచ్చుకుంటున్న గ్రామములు అనేకం కావున ప్రభుత్వము, ప్రతి గ్రామంలో మంచినీటి బావులు లోతుగా త్రవ్వించాలి,

ఆయిల్ ఇంజన్లు వున్న ప్రతి రైతులకు పర్మిషన్ కార్డులు ఇచ్చి నెలవారి పరిపోషు. గ్యాసులేనే ఇవ్వించాలి.

పంచాయతి సమితి జిల్లా పరిషత్తునుండి మంజూరుచేయబడిన రోడ్లు కుంటలను, వెంటనే పనులు ప్రారంభించి కార్మికులకు పని కల్పించాలి. పంటల ప్రీమియంకు క్రింద పట్టాతో నిమిత్తం లేకుండా ప్రతి వ్యవసాయదారులకు ఋణాలు ఇప్పించాలి.

కరువు నివారణకింద ఆదనపు డబ్బు మంజూరు ఇస్తూ. గడ్డి కొరతను నివారించి పశుపులను కాపాడవలసినదిగా మరియు, వేద వ్యవసాయ కార్మికులకు పనికల్పించి కరువు రాకినికి బలిగాకుండా చూడవలసిందిగా ప్రభుత్వాన్నికోరుతూ బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. రామకర్మగారు ఒక ప్రకటన చేశారు.

ఫ్లోక్ దివ్‌లో అంతర్జాతీయ వస్తు ప్రదర్శన

సోఫియా, జూన్ 18

ప్రతి సంవత్సరం విజయవంతంగా అంతర్జాతీయ వస్తు ప్రదర్శనం బల్గేరియాలో ఒక్కో ప్లోవ్‌డివ్‌లోనే జరుపబడుతున్నది. ఆనేక దేశాల వ్యాపారస్తులకు ఈ అంతర్జాతీయ ప్రదర్శనకాం చిరపరిచితమై పోయింది. ఈ సంవత్సరం భారతదేశం కూడా ఈ ప్రదర్శనలో పెద్ద ఎత్తున్న ప్లాగొనుటకు నిర్ణయించింది. 1950 సంవత్సరంలో ఈ సంఖ్య వేయికి 94.5 వరకు పుండేది. ఇక 1960 నాటికి 45.1కు, 1964 నాటికి 32 లక్ష, నేటికి 30.8లకు తగ్గిపోయింది.

ఇతర బాల్కన్ దేశాలలో కంటే బల్గేరియాలోని శిశు మరణాల సంఖ్య నేడు చాల తక్కువ. అంతేకాదు, ఇతర యూరోపు దేశాలకంటేకూడ తక్కువనే చెప్పాలి.

బల్గేరియాలో ప్రభుత్వాధ్వర్యాన శిశు సంక్షేమం

ప్రాథమిక అంచనాలనుబట్టి 1965 సంవత్సరంలో బల్గేరియాలో శిశు మరణాలు వేయికి 30.8 తగ్గిపోయాయి. ఇక గ్రాబోవో, విడిన్, స్వాలాజగోరా, ప్లోవ్‌డివ్, స్యుబ్జెంటిల్, స్లైవెన్, సోఫియా జిల్లాలందు ఈ శిశు మరణాలు వేయికి 18 నుండి 20 కంటే ఎక్కువగా లేవు. అంటే ఇక ఏ మాత్రం ప్రగతికానికి ఆస్కారంలేని వికృతంగా పుట్టిన శిశువులు మాత్రమే చనిపోతున్నారని చెప్పవలసివస్తుంది.

1945 సంవత్సరంలో దక్కుగా పుట్టి ప్రతితే చిన్నారి పాపలు వేయిమందికి 144 వరకు చనిపోయారు. ఒక సంవత్సరం దాటుటంతానే అప్పటి నుండి ప్రభుత్వం బల్గేరియాలో శిశు సంరక్షణ చిత్తయించినను, సాధారణ ప్రజల ఆర్థిక, సాంఘిక పరిస్థితుల విషయాలలోను ఎంతో గ్రద్ధ కనువయస్తూ, వారి అభివృద్ధికి తోడ్పడుటకూ ముఖంగా ఆయేటి కాయేటి శిశుమరణసంఖ్య తగ్గుచూ వచ్చింది. 1950 సంవత్సరంలో ఈ సంఖ్య వేయికి 94.5 వరకు వుండేది. ఇక 1960 నాటికి 45.1కు, 1964 నాటికి 32 లకు, నేటికి 30.8లకు తగ్గిపోయింది.

ఇతర బాల్కన్ దేశాలలో కంటే బల్గేరియాలోని శిశు మరణాల సంఖ్య నేడు చాల తక్కువ. అంతేకాదు, ఇతర యూరోపు దేశాలకంటేకూడ తక్కువనే చెప్పాలి.

వర్షపు నీటికి కొట్టుకుపోయిన గుబ్బలమంగి ప్రాజెక్టు

భద్రాచలం, జూన్ 20

ఖమ్మంజిల్లా భద్రాచలం తాలూకా పర్ణశాల వద్ద గుబ్బలమంగి వాగుపు ప్రాజెక్టుకట్టారు. దీనివల్ల కొన్నివేల ఎకరాలు సాగులోకి రావలసియుంది. దీనికి రెండు దశలున్నాయి. మొదటి దశకు 3 లక్షలు ఖర్చు చేశారు. అధికారుల దానిని నక్రమంగా కట్టించే ఏర్పాటు చేయలేదు. పూర్తిగా మట్టికట్టవేశారు. మట్టికట్ట ఆగదని చాలమంది అంచనాన చెప్పారు. చివరకు అదే నిజమైంది. జూన్ 15 వ తేదీన వర్షం 7 దుక్కుల్లు పురవగా ఈ కట్ట తెగిపోయింది. దీనివల్ల సుమారు 1 లక్ష రూపాయలు నష్టం కలిగింది. కంట్రాక్టరు పలుకుబడి ఆ విధంగా ఉందని ప్రజలను తుంటున్నారు.

కాని ప్రభుత్వం వెంటనే దీనికి బాధ్యులైన వారిని విచారించాలి. ఇకనైనా పట్టి కట్టకాపండా నిమెంటుకట్టుబడి చేయించాలని కోరుతూ భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావుగారొక ప్రకటన చేశారు.

ఇది సాగుకొరకే వస్తుందని ఆశపెందిన పండలాది రైతులు నిరుత్సాహపడుచున్నారని, వెంటనే పని ప్రారంభించే ఏర్పాటు చేయాలని కూడ ఆయన కోరారు.

కోయూరు తాలూకా తురిమెళ్ళ గ్రామము పట్టు ప్రక్కలవారికి కూడలి. ఇచ్చట హాస్పిటలు, పోస్టాఫీసు కలవు. ఎందరో ఆఫీసర్లు వచ్చిపోతుందురు. ఇన్నట్ల 1 నెల 10 రోజులనుండి రోడియో పనిచేయటంలేదు.

ఎరువుల అధిక ధరలను తగ్గించాలి

మైలవరం, జూన్ 20

కృష్ణాజిల్లా మైలవరం కమ్యూనిస్టుసమితి కార్యవర్గం జూన్ 11 న ఎరువుల విషయమై క్రింది తీర్మానాన్ని ఆమోదించింది.

కృష్ణాజిల్లా మైలవరం డ్లార్ వీరియాలో పంటలు పోయినని. రైతులు కరువుతో బాధపడుతున్నారు. ఈ సంవత్సరం వ్యవసాయ తదుపరి దగ్గరవపనని. కాని అమోనియా, సూపరు, మొదలగు ఎరువులువ్యవసాయానికి ప్రధానమైనవి. వీటి నిసకాలంలో సరియైన ధరలకు రైతులకు అందించుటకు సత్వర చర్యలు తీసుకోవాలి. కాని ప్రభుత్వం యొక్క పందకొడి విధానంవల్ల ఇప్పటి కిప్పుడే సూపర్ పాస్ఫేటు టన్నుకు రు 370/- నుండి 380 వరకు అమ్మటం జరుగుతుంది. అమోనియా పంవరం ఇప్పటివరకుజరుగుచున్న ప్రభుత్వ ఉదాసీనతవల్ల రైతులకు ఎరువుల వ్యాపారస్తుల అధిక లాభాపేక్షకు గురియగుటను ఈ సమావేశం ఖండించుచూంది కావ సత్వరమే ఎరువులను సొసైటీలకు, పంచాయతీలకు అందించేటట్లు సత్వర చర్యలు తీసుకోవలసినదిగా కోరడమైనది."

జాతి వ్యతిరేక శక్తులను ఎదుర్కొనడానికి ఆర్డినెన్సు అవసరమైనదట!

నందా కుంటి సమర్థన

జమ్మూ జూన్ 17

జాతి వ్యతిరేక శక్తులను దీటుగా ఎదుర్కొనడానికి భవిష్యత్తులో తగిన చర్యలు తీసుకొనడానికి కేంద్ర హోంమంత్రి నందా సిద్ధంగావని నేడిక్కడన్నాడు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ అయన చెప్పాలు ధోరణులను అనుసరించేవారిని దీటుగా ఎదుర్కొనడానికి ఆర్డినెన్సును ప్రభుత్వం జారీ చేసిందని అయన అయన అన్నాడు.

యుగోస్లావియాచే భారత్‌కు రుణం

బెల్‌గ్రేడ్, జూన్ 19

భారత ఆభివృద్ధి కార్యక్రమాలకు 8 కోట్ల డాలర్ల తక్కువ వడ్డీ అప్పు యివ్వవలసిందిగా కోరినకు యుగోస్లావియా వెన్నన భారత వాణిజ్య మంత్రి మనూభాయ్‌షా భారత దేశం వచ్చాడు.

నిన్న సాయంత్రం ఒప్పందంపై సంతకాలు జరిగాయి. భారత ఆర్థిక మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ యస్. ఆర్. రెడ్డి, యుగోస్లావియా విదేశీ వాణిజ్య బ్యాంకు డైరెక్టరు దాండా యిచ్ ఒప్పందంపై సంతకాలు చేశారు.

పై అప్పు మొత్తం ఓటలు కొనడానికి, ఓడల నిర్మాణానికి పెట్టుబడిగాను వినియోగింపబడుతుంది.

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం తాలూకా గొల్లప్రోలు శ్రీ శేఖ చేరాజీ యింటాజీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరము ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షలలో 98% విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

సోవియట్ దేశంలో 99.94 శాతం ఓట్లు పోలింగ్

మాస్కో, జూన్ 14

ఈ సంవత్సరం జూన్ 12వ తేదీన జరిగిన యెన్నికలకు సంబంధించిన వివరాలను కేంద్ర ఎన్నికల కమీషన్ నేడు ప్రకటించింది.

సోవియట్ దేశ సుప్రీమ్ సోవియట్ రెండు సభలకూ మొత్తం 1517 నియోజకవర్గాల్లో ప్రతినిధులు పూర్తి మెజారిటీతో ఎన్నుకొనబడ్డారు. 767 మంది ప్రతినిధులు యూనియన్ సోవియట్‌కూ, 750 మంది ప్రతినిధులు జాతుల సోవియట్‌కూ ఎన్నుకొనబడ్డారు. 144,000,973 మంది ఓటర్లలో 143,570,976 మంది ఓటింగులో పాల్గొన్నారు. అనగా ఓటర్లలో 99.97 శాతం ఓట్లు వేశారన్నమాట. 345,648 మంది ఓటర్లు వ్యతిరేకంగా ఓటు చేశారు. 412 ఓట్లు చెల్లకుండా పోయాయి.

బసోటోలాండ్‌కు స్వాతంత్ర్యం

బ్రిటన్ విధించిన షరతులపట్ల ప్రతిపక్షపార్టీల వ్యతిరేకత

లండన్, జూన్ 17

బసోటోలాండ్‌కు స్వాతంత్ర్యం ఇవ్వడం పట్ల విధించిన షరతులపట్ల ఆ దేశంలోని రెండు ప్రతిపక్షపార్టీలు బాసుతు. ఆధిపత్యం దేశాల ఐక్యతా సంస్థను నిరసన తెలియ జేయనున్నట్లు ఒక ప్రకటన చేశాయి.

గత సంవత్సరం జరిగిన సాధారణ ఎన్నికల్లో పై ప్రతిపక్షపార్టీలు రెండూ సంయుక్తంగా పాలకపార్టీ కంటె అత్యధిక ఓట్లు సంపాదించాయి. ఆ పార్టీలు రెండూ యీ వారం లండన్‌లో జరిగిన బసోటోలాండు స్వాతంత్ర్య సంప్రతింపుల నుండి వాకౌట్ చేశాయి.

1966 ఆర్డోపు 4 నడ షిడాఫ్రికా పద్ధతిగా వున్న పర్వతప్రాంత కొలనీకి స్వాతంత్ర్యం యిచ్చేందుకు బ్రిటిష్ వలస శాఖ కార్యదర్శి క్రోస్‌లీగర్ శుక్రవారం ఒప్పందంపై సంతకంపెట్టినప్పుడు వారు హాజరు కాలేదు.

బ్రిటన్, బసోటోలాండు పాలకపార్టీలు అంగీకరించిన కొత్త రాజ్యాంగం తమప్రజల వాంఛలకు విరుద్ధంగానీ, తాము దానిని అంగీకరిందరాదని బసోటోలాండు కాంగ్రెస్ పార్టీ, మాలేసుల్లో ప్రీశం పార్టీలు నేడొక సంయుక్త ప్రకటన చేశాయి.

మలేషియా హైకమిషనర్ తిరిగి రాక

కౌలాలంపూర్, జూన్ 19

రెండు రోజుల క్రితం పరారీ అయిన కాన్‌బెర్రాలోని మలేషియా హైకమిషనరు టున్‌లిమ్ యాహాక్ కనబడినట్లు మలేషియా ప్రధాని టంకు అబ్దుల్ రహమాన్ నేడొక ప్రకటనలో తెలియజేశారు. ఒక పీపుడు టున్‌లిమ్‌హాక్‌ను భద్రంగా ఒక ప్రదేశంలో అప్పే వుంచినట్లు కాన్‌బెర్రాకు టున్‌లిమ్‌ను వెతుకులలో సహాయపడ్డానికి వెళ్ళిన దౌత్య పర్యవేక్షణ అధికారి అబ్దుల్ రహమాన్ జలాల్ తెలియపరచినట్లు ఆ ప్రకటనలో వేర్కొన్నారు.

లిమ్‌హాక్‌ను తిరిగి కాన్‌బెర్రాలోని అయన నివాసస్థానానికి తీసుకు వెళ్ళినట్లు ఆయన జబ్బుగా వుంటువల్ల పత్రికలవారితో మాట్లాడలేదనికూడా అయన తెలియజేశారు.

వ్యవసాయ కార్మికులకు

చట్టం మేరకు వచ్చే కూలినైనా రైతుల నుండి ఇప్పించాలి

వర్ధన్నపేటబ్లాకుకమ్యూనిస్టుమహాసభ విజ్ఞప్తి

వర్ధన్నపేట, జూన్ 17

చట్టంలో చెప్పబడివున్న మేరకైనా వ్యవసాయ కార్మికులకు, రైతుల నుండి, కూలి లభించేలా చూడాలని కార్మికశాఖాధికారులను కోరుతూ వరంగల్ జిల్లా వర్ధన్నపేట బ్లాక్ కమ్యూనిస్టు పార్టీ మహాసభ తీర్మానించింది.

వరంగల్ జిల్లా వర్ధన్నపేట బ్లాకు కమ్యూనిస్టుసమితి 6వ మహాసభ జూన్ 8,9 తేదీలలో పెర్కపల్లి గ్రామంలో శ్రీ గాంధ్ర మల్లయ్య, శ్రీ కమనగాల జనార్దన్ రెడ్డి, శ్రీబల్లి ఎల్లయ్యగార్ల అధ్యక్షతను జరిగింది.

మహాసభకు వందమంది ప్రతినిధులుఅన్ని గ్రామాలనుండి హాజరయినారు. శ్రీ వి. లాక్ష్మి ఆహ్వాన ప్రసంగం చేశారు.

శ్రీ తీగెల సత్యనారాయణరావు, శ్రీయస్. మోహనరావు, ఎం. ఎల్. ఏ., శ్రీ కొండపల్లి గోపాలరావు గార్ల తమ సందేశాలనిచ్చారు.

శ్రీ అజ్మీరాచార్యా నివేదికను ప్రవేశపెట్టారు. నివేదికపై చర్చజరిగిన అనంతరం నివేదికను సవరించుటకు కొత్త కమిటీకి సమావేశ అధికారం యిచ్చింది.

తీర్మానాలు

మహాసభ ఈ క్రింది తీర్మానాలు ఆమోదించింది.

